బిజెపి తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలుగా పదవి చేపట్టిన డాక్టర్ శిల్పా రెడ్డి

అధ్యక్షురాలు జ్యోతి, మద్దెల పద్మ, నామ అనిత, రాష్ట్ర నాయకులు మారనేని ఫణిందర్, నాని నాగరాజు గౌడ్,భాగ్యరాజ్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు,

తెలంగాణ వీణ /ఉప్పల్ : తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి రాష్ట్ర కార్యాలయంలో బ్రాహ్మణ వేదమంత్రాల సాక్షిగా పదవిని స్వీకరించారు, భారతీయ జనతా పార్టీ నాయకులు రాణి రుద్రమ, ఆకుల విజయ, మనోహర్ రెడ్డి, ప్రేమేందర్ రెడ్డి, రెండవసారి ఎన్నికైనమేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరీష్ రెడ్డి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథుల మధ్యన అధికారాన్ని చేపట్టారు, ఈ సందర్భంగా రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని రాష్ట్ర మహిళలకు తనవంతు తోడ్పాటు ఉంటుందని భారతీయ జనతా పార్టీ మహిళా నాయకులకు తాను ఎల్లవేళలా తోడుంటానని అన్నారు, ఈ కార్యక్రమంలో సుకుమార్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, సోనికా రెడ్డి, ఉప్పల్ డివిజన్ మహిళా

తెలంగాణ వీణ/ఓయూ: యూనివర్సిటీ క్యాంపస్‌లో వీధికుక్కల దాడిలో ఒక నెమలి తీవ్రంగా గాయపడింది. వెంటనే నెమలిని రక్షించి ప్రథమ చికిత్స చేసి అటవీ శాఖకు అప్పగించిన ఓయూ పోలీసులు..

బోడుప్పల్ ఏడవ డివిజన్ సంక్షేమ సంఘం నూతన కమిటీ

తెలంగాణ వీణ/ఉప్పల్,

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఏడవ డివిజన్ గాయత్రి నగర్ ప్రెస్ 1, గాయత్రి నగర్ సంక్షేమ సంఘం ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్షులుగా లింగరాజు యాదవ్, జనరల్ సెక్రెటరీగా మధు యాదవ్, ట్రెజరర్ గా రెడ్డి,చీఫ్ లీగల్ అడ్వైజర్ గా అశోక వర్ధన్ రెడ్డి ని ఎన్నుకున్నారు, ఈ సందర్భంలో సెక్రటరీ మధు యాదవ్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి నా ధ్యేయమని కాలనీలో ఏ సమస్యలున్న పరిష్కార దిశగా ముందుంటానని చెప్పారు, ఈ కార్యక్రమంలో జవహర్ సింగ్, వేద వ్యాస్, వంశీ, డివి రామకృష్ణ, సంజీవ్, ప్రభాకర్, దుష్యంత్, నరేష్, కుట్టి బ్రదర్స్, రాజేందర్, పరమేష్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు డీపీఓ టి.శ్రీనివాస విశ్వనాధ్

తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో: ఏలూరు జిల్లాలో ప్రతి ఇంటికి జల్ జీవన్ మిషన్ ద్వారా స్వచమైన త్రాగునీరు అందించడానికి అన్ని చర్యలు చేపడుతున్నామని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు.కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వారి ఆదేశాలతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశం మందిరంలో సమీక్ష నిర్వహించారు. హర్ ఘర్ జల్ సంబంధించి గ్రామ సభలు జరుపని సర్పంచులు, పంచాయతీ కార్యదర్సులతో డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్, యస్.ఈ గ్రామీణ త్రాగునీరు సరఫరా యస్. వి. వి సత్యనారాయణ సమీక్షించారు.

అంగన్వాడీ ల సమ్మె విజయం

తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో: 42 రోజులు అంగన్వాడీ కార్యకర్తల సమ్మె సందర్భంగా సహకరించిన వివిధ వర్గాల వారికి చింతలపూడి శిబిరంలో కృతజ్ఞతలు తెలియజేస్తూ అంగన్వాడి ఐక్యతను కొనసాగించాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్& హెల్పర్ యూనియన్(సిఐటియు)సభ జరిపి పేరుపేరునా సహకరించిన అన్ని వర్గాల వారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్

పంచాయతీ రాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీ ని ఆవిష్కరించిన కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో: ఏలూరు,జనవరి 23:ఏలూరు కలెక్టరేట్ లో మంగళవారం ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీ ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ ఈ కె. కేదారేశ్వర రావు ,ఈఈ యం.వి. రమణ మూర్తి,జె ఏ సి చైర్మన్ చోడగిరి శ్రీనివాస్, పి ఆర్ ఇంజనీర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి వీరబాబు,పలువురు పి ఆర్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకి బాసటగా నిలుస్తూ వరుసగా నాలుగో విడత వైఎస్సార్ ఆసరా ....

తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో: ఏలూరు జిల్లాలో 39,574 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 3,89,801 మంది మహిళలకు వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత కింద రూ. 362.59 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. అనంతపురం జిల్లా ఉరవకొండ బహిరంగ సభ నుంచి మంగళవారం వైఎస్సార్ ఆసరా పథకం కింద నాలుగో విడత నిధులు నేరుగా స్వయం సహాయక పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మల ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జమచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 7,98,395 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 78,94,169 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 6,394.83 కోట్లు నేడు వారి ఖాతాల్లో ముఖ్యమంత్రి జమ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, డి ఆర్ డి ఏ పి డి డా. ఆర్. విజయరాజు, మెప్మా పిడి ఇమ్మానియేల్, పలు స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ 39 వేల 574 స్వయం మహిళా సంఘాలకు 362.59 కోట్ల రూపాయల విలువగల మెగా చెక్కును అందజేశారు.

నిరుపయోగమైన స్టాంపు లు దహనం

తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో : ప్రభుత్వ ఆదేశాలమేరకు మంగళవారము ఏలూరు జిల్లా పరిధిలోని ఎనిమిది ఉప ఖజానా కార్యాలయములు మరియు జిల్లా ఖజానా కార్యాలయము లకు సంభందించిన ఉపయోగములో లేని 3420 చెక్కు బుక్కులు మరియు రూ. 16,12,985=60 విలువైన వివిధ రకముల స్టాంపులు జిల్లా ఖజానా కార్యాలయము ఆవరణలో ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ వారి ఆదేశముల మేరకు జిల్లా రెవిన్యూ అధికారి యం. వెంకటేశ్వర్లు నేతృత్వంలో జిల్లా రిజిస్ట్రార్, డిప్యూటీ కార్య నిర్వహణ అధికారి, డిప్యుటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు మరియు ఏలూరు జిల్లా ఖజానా అధికారుల సమక్షములో దహనము చేయడము జరిగిందని జిల్లా ఖజానాధికారి టి. కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమములో ఏలూరు జిల్లాలోని ఉపఖజానా అధికారులు మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భముగా జిల్లా ఖజానా అధికారి టి. కృష్ణ మాట్లాడుతూ జి. ఓ. నెంబర్ 135 ప్రకారము గత చాల కాలముగా ఉపయోగములో లేని వివిధ రకముల స్టాంపులు మరియు చెక్కు బుక్కులు దహనము చేయమని ప్రభుత్వము వారు ఆదేశములు జారీచేసినారు. ఈ జి. ఓ. ప్రకారము ప్రభుత్వము జిల్లా జాయింట్ కలెక్టర్ వారి ఆధ్వర్యములో పదిమంది జిల్లా స్థాయి అధికారులతో ఒక కమిటిని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కమిటి యొక్క ఆదేశము ప్రకారము ఈరోజు ఉపయోగములో లేని చెక్కు బుక్కులు మరియు వివిధ రకముల స్టాంపులు జిల్లా ఖజానా కార్యాలయము ఆవరణలో దహనము చేయడము జరిగిందని ఆయన తెలిపారు.

రహదారి భద్రతా నియమాలు పాటించండి...

తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో : వాహనదారులు రోడ్డుమీద వాహనం నడిపేటప్పుడు నియమాలు పాటించాలని మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కె.వి.ఎస్. ప్రసాద్ తెలిపారు. రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా ఉప రవాణా కమిషనర్ శాంతకుమారి వారి ఆదేశాలతో మంగళవారం స్థానిక ఎన్నారై జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కె.వి.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ రహదారి భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాల నుంచి కాపాడుకోవాలని, ప్రమాదాల నివారణకు ప్రతి యొక్క పౌరుడు తమ వంతు బాధ్యతతో వ్యవహరించి ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్స్ జి.ప్రసాద్, జి.స్వామి, కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్ష కార్యదర్శులు n. సరోజిని ,T.మాణిక్యం,G. సరళ ,m. పద్మ, B. ఫణి వరిథిని ,అరుణ , కవిత ,శాంతి శ్రీ , చెన్నకేశ్వరి , శ్యామల , ఎంకమ్మ ,పాప రత్నం ,హేమలత తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్ చౌరస్తాలో శవర్మ బిట్ షాపును ప్రారంభించిన డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ కార్పొరేటర్ సీసా వెంకటేష్ గౌడ్

తెలంగాణ వీణ / ఉప్పల్: బోడుప్పల్ చౌరస్తాలో ఈరోజు డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్ కార్పొరేటర్ సీసా వెంకటేష్ గౌడ్ చేతుల మీదుగా శవర్మ బిట్ షాప్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అతిథులుగా గజ్జెల సత్యరాజ్ గౌడ్, బూత్కురి నవీన్ గౌడ్ తదితరులు విచ్చేశారు. ఈ కార్యక్రమం లో షాప్ నిర్వాహకులు కొయ్యడ ప్రసాద్ గౌడ్, చాట్లపల్లి హరీష్ గౌడ్ పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి – జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో: వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసనమండలికి జరుగనున్న ఎన్నికలకు పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో శాసనమండలి ఎన్నికల్లో పట్టభద్రులు ఓటు హక్కు నమోదుపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 2020 వరకు డిగ్రీ లేదా ఏదేని తత్సమాన విద్యార్హతలలో పట్టభద్రులైన వారు నమోదు చేసుకోవాలని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు 7486 మంది మాత్రమే ఓటుహక్కు నమోదు చేసుకున్నారని చెప్పారు. 2021 పట్ట భద్రుల ఎన్నికల్లో 42679 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారని చెప్పారు. ఓటుహక్క నమోదుకు ఫారం 18 ద్వారా అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లోను కొత్తగూడెం, భద్రాచలం ఆర్ఓ కార్యాలయాల్లోను దరఖాస్తులు స్వీకరిస్తారని చెప్పారు. https://ceotserms2.telangana.in/MLC/form18.aspx వెబ్సైట్ ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేయడానికి అవకాశం ఉన్నట్లు చెప్పారు. ఓటు హక్కు నమోదుకు ఫిబ్రవరి 6, 2024వ తేది చివరి తేదీ అని చెప్పారు. ఫిబ్రవరి 24 న ముసాయిదా ఓటరు జాబితా ప్రకటిస్తామని ఓటర్లు ముసాయిదా ఓటరు జాబితా పరిశీలన చేసుకుని అభ్యంతరాలు తెలియచేయడాని ఫిబ్రవరి 24వ తేది నుండి మార్చి 14వ తేది వరకు స్వీకరించి వచ్చిన అభ్యంతాలు పరిష్కారం తదుపరి తుది ఓటరు జాబితా 4.4.2024 ప్రకటిస్తామని చెప్పారు. నవంబర్ 2020 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు శాసనమండలి పట్ట భద్రుల ఎన్నికల్లో ఓటు హక్కుకు అర్హులని చెప్పారు. ఓటరు నమోదుకు దరఖాస్తు చేయు అభ్యర్థులు జిరాక్స్ పత్రాలపై డిజిగ్నేటెడ్ అధికారి లేదా గెజిటెడ్ అధికారులచే అటెస్టేషన్ చేపించాలని చెప్పారు. నమోదు ఫారంతో పాటు ఎన్నికల గుర్తింపు కార్డు, ఆధార్ జిరాక్స్ ప్రతులు జత చేయాలని చెప్పారు. గతంలో ఓటు హక్కు కలిగిఉన్న పట్టబద్రులు తిరిగి ఓటరుగా దరఖాస్తు చేయాలని చెప్పారు. పట్ట భద్రుల నియోజక వర్గం ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో విచారణకు వచ్చిన ప్రభుత్వ సిబ్బందికి ఒరిజనల్స్ చూపించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు, డిపిఆర్వో శ్రీనివాస్, ఎన్నికల విభాగం తహసీల్దార్ దారా ప్రసాద్, నాయబ్ తహసీల్దార్ రంగా ప్రసాద్, సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేరేపిత రహిత ఎన్నికలకోసం పర్యవేక్షణ పటిష్టపరిచేందుకు ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్...

తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో : ప్రేరేపిత రహిత ఎన్నికలకోసం పర్యవేక్షణను మెరుగుపరిచేందుకు భారత ఎన్నికల సంఘం ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘం ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ యాప్ నిర్వహణ తీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఏలూరు జిల్లా కలెక్టరేట్ ఎన్ఐసి నుంచి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, పోలీస్, రవాణా, ఎక్సైజ్, అటవీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ యాప్ లో పొందుపరిచిన వివిధ అంశాలను ఈసిఐ ఐటి విభాగం అధికారులు వివరించారు. గత ఏడాది దేశంలో 5 అసెంబ్లీ ఎన్నికల కోసం ఈ విధానాన్ని వినియోగించడం జరిగింది. ఈ విధానం అనేక రకాల రాష్ట్ర, కేంద్ర ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల ద్వారా ఫీల్డు నుంచి వచ్చే సీజర్లపై నిజసమయ నవీకరణకోసం ఒక సాంకేతిక వేదికగా నిలిచింది. వి.సి. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల వేళ అక్రమంగా తరలించే నగదు, మద్యం, డ్రగ్స్, ఉచిత బహుమతులు, విలువైన వస్తువులను సీజ్ చేసేందుకు ఈఎస్ఎంఎస్ సిస్టమ్ యాప్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఎన్నికల నేపద్యంలో నగదు, మద్యం, మాదరద్రవ్యాలు, ఇతర విలువైన వస్తువులు పట్టుబడినప్పుడల్లా స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు యాప్ లోకి సమాచారాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. అధికవిలువైన లావాదేవీల కదలికలపై నిఘా ఉంచేందుకు కూడా పలు రకాల అంశాలు పొందుపర్చారన్నారు. ఈఎస్ఎంఎస్ సిస్టమ్ యాప్ సంబంధిత ఎన్ఫోర్స్మెంట్ విభాగల అధికారులు పూర్తి అవగాహన కలిగివుండాలన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి యం. వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ ఎం.జె.వి. భాస్కరరావు, స్పెషల్ ఎన్ఫోర్మెంట్ బ్యూరో జెడి ఎస్ సూర్యచంద్రరావు, వాణిజ్య పన్నులశాఖ జాయింట్ కమీషనర్ డి. శ్రీలక్ష్మీ, డిప్యూటి కమీషనర్ డి. రామబాబు, డిఎఫ్ఓ ఎం. హిమశైలజ, ఉప రవాణా కమీషనరు ఎస్. శాంతకుమారి, జిల్లా ఎక్సైజ్ అధికారి డా. ఆర్.ఎస్. కుమరేశ్వరన్, ఎల్ డిఎం డి నీలాద్రి, జిల్లా ఇన్ఫర్మేటిక్ ఆఫీసరు జివిఎస్ఆర్ శర్మ, కలెక్టరేట్ ఏవో రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

టైపిస్ట్, సైన్మో ఉద్యోగాల పునరుద్ధరణకు కృషి చేస్తాం.... ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్

తెలంగాణ వీణ/ఓయూ: టైపిస్ట్, సైన్మో ఉద్యోగాల పునరుద్ధరణకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ హామినిచ్చారు. తెలంగాణ టైపిస్ట్ నిరుద్యోగుల సంఘం. తెలంగాణ టైప్ రైటింగ్, షార్ట్హ్యాండ్ మరియు కంప్యూటర్ ఇనిస్టిట్యూట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం లాలాపేట్లోని నఫీజ్ గార్డెన్లో ఇటీవల ఎమ్మెల్సీగా గెలుపొందిన ఎన్ఎస్ఈయూఐ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట క్కు ఆత్మీయ సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ గజమాలతో బల్మూర్ వెంకట్ను సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో వెలు సమస్యలను బల్మూర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ టైప్, పార్ట్హ్యాండ్ ఉద్యోగాలకు ఆటంకంగా మారిన జీ నెం. 145ను తొలగించి పోస్టులను పునరుద్ధరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ విషయంలో టీఎస్పీఎస్ చైర్మన్తో మాట్లాడుతానని, అవసరం అయితే సీఎం రేవంత్ రెడ్డి | దృష్టికి తీసుకెళ్లుతానని వారికి హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో రోషాదికారి పి.శేఖర్, ప్రశాంత్, గిరీష్, శ్రీకాంత్, యస్వంత్, జి.రాములు, ప్రభాకర్చారి, నర్సిరెడ్డి, మోహన్, వేణుగోపాల్, వెంకటేశ్వర్లుతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సుభాష్ చంద్ర బోస్ 127వ జయంతి

తెలంగాణ వీణ, కాప్రా : భారత స్వాతంత్ర సంగ్రామ యోధుడు, యువతరానికి స్ఫూర్తిధాత,నవతరానికి మార్గదర్శి నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి ని అని అఖిల భారత యువజన సమాఖ్య హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ వద్ద బోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటంలో సాయుధ పోరాటం ద్వారానే బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఎదుర్కోగలమని విశ్వసించిన మహోన్నతమైన వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 1897 జనవరి 23న ఒడిస్సా లోని కటక్ నగరంలో జన్మించారు. సుభాష్ చంద్రబోస్ జీవితం మొత్తం దేశ స్వాతంత్రం కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహాయోధుడని కొనియాడారు. బోస్ 11 సార్లు జైలు జీవితాన్ని అనుభవించారని,ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ప్రస్తుతం పాలకులు పేదలకు ఇస్తున్నటువంటి హామీల అమలుపైన ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.నేటి యువతకు ఆదర్శప్రాయుడు. అతని స్ఫూర్తితో తను చూపిన మార్గంలో నడిచినప్పుడే నేతాజీ కి నిజమైన నివాళులు. అదే విధంగా ఏఐటీయూసీ సీనియర్ నాయకురాలు ప్రేమ్ పావని మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ పిలుపుతో అనేకమంది యువతి, యువకులు వేలాదిగా భారత జాతీయ సైన్యంలో చేరడం జరిగిందన్నారు. సైన్యంలో చేరడమేకాక దానికి ఆర్థిక పరిపుష్టిని చేకూర్చడం కోసం కృషి చేశారు. ఆజాద్ హింద్ విప్లవాన్ని సమర్థించుకొని స్వాతంత్రాన్ని సాధించాలనే కాంక్షను ఎక్కడ ఆపలేదన్నారు.భారతదేశ స్వాతంత్ర సంగ్రామంలో మొక్కవోనీ దీక్షతో స్వతంత్రం కోసం తన ప్రాణ త్యాగం చేసిన మహోన్నత యోధుడు మరణమే లేని అమరజీవి మన నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయా దేవి, సీపీఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా నేతలు షేక్ మహమూద్, చెట్టుకింద శ్రీనివాస్, అనీల్, జగన్, మురళి కృష్ణ, లక్ష్మణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.